Total No. of Questions : 52 ]

Total No. of Printed Pages : 4 ]

**Code No. 05**

**March, 2011**

# TELUGU

Time : 3 Hours 15 Minutes ] [ Max. Marks : 100

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

1) తిక్కన ఏ కాలంవాడు ?

2) పార్వతి తపస్సు ఎందుకు చేసింది ?

3) రఘునాథుడు ఎవరికి స్వర్ణాభిషేకం చేశాడు ?

4) స్వాతంత్ర్యాన్ని కాపాడేది ఏది ?

5) ఖడ్గ తిక్కన ఎవరితో యుద్ధం చేయలేక వెన్నిచ్చి వస్తాడు ?

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

6) లోకంలో ముగ్గురే హితులెవ్వరు ?

7) రామరాజ భూషణుడు ఏ ఫ్యాషను తెచ్చాడు ?

8) మన దేశ వ్యవహార భాషగా వుంటున్న దేశీయ భాష ఏది ?

9) మతి మరుపులో పేరు పొందినవారెవరు ?

10) బోన్‌సాయ్ బ్రతుకు పాఠ్యభాగ రచయిత ఎవరు ?

III. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించునది : 1 × 4 = 4

11) పుట్టు వెరుంగ ............................ భామినీ.

12) ఎంతటి మాట ............................ పుల్కరించుచున్.

[ Turn over

IV. ఈ క్రింది పద్యములలో *ఒకదానికి* భావము వ్రాయునది : 1 × 5 = 5

13) ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడిగ్రమ్మున విడ్చి వెంట్రుకల్
దావల చేత బూని యసి తచ్చవి బొల్చు మహాభుజంగమో
నావిల సిల్ల వ్రేలగ మనంబున బొంగు విషాద రోషముల్
గావగ లేక బాష్పములు గ్రమ్మగ దిగ్గన లేచి యార్తయై.

14) స్వాగతమో స్వయంవర సమాగత రాజకుమారులార! మీ
యాగ మనమ్ముచే హృదిప్రహర్ష పరిప్లుతమయ్యె ఈ ధను
ర్యాగమునందు శంకర శరాసన మెక్కిడు నెవ్వడా మహా
భాగువరించు నాయనుగు పట్టి సమస్త సభా ముఖమ్మునన్.

V. ఈ క్రింది వానిలో *రెండింటికి* సమాధానాలు వ్రాయునది : 2 × 5 = 10

15) పార్వతి శివ సాక్షాత్కారాన్ని ఎలా పొందింది ?

16) భానుమతి కర్ణులు చదరంగం ఆడిన తీరును వివరించండి.

17) శ్రమ శక్తిని గూర్చి కవి ఏమన్నాడు ?

VI. ఈ క్రింది ప్రశ్నలలో *రెండింటికి* సమాధానములు వ్రాయునది : 2 × 5 = 10

18) హిరణ్యకుడు పావురాలను రక్షించిన విధానాన్ని వివరించండి.

19) వేమన పద్యాలకు మెరుగులు దిద్దిన గుణాలేవి ?

20) 'ఎయిడ్స్' అదుపుకోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఎట్టిది ?

VII. ఈ క్రింది వానిలో *మూడింటికి* సందర్భసహిత వ్యాఖ్యాలు వ్రాయునది : 3 × 3 = 9

21) ఒకండిది తీర్పగావలెన్.

22) పగతుకు వెన్నిచ్చిన ప్రాణంబు యాల ?

23) హృదయమును కదిలించిన సన్నివేశములు మరపురావు.

24) చాకలి పద్దు రాయగలిగితే చాలదా అనుకునే రోజులవి.

25) గురువు పేరు నిలుపువారు శిష్యులే కదా !

26) నేను వీరుడనే కాని, క్రూరుడను గాను.

1 × 9 = 9

VIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది :

27) వీరేంద్ర చోళుని రాజద్రోహం.

28) విశ్వనాథుడు నాగమ నాయకుని బంధించిన విధం.

29) చంద్రమౌళి పాండ్యుని పాత్రచిత్రణ.

IX. ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయునది : 3 × 2 = 6

30) ధరేశుడు

31) కులాంగన

32) వినోదనైకఫలము

33) అత్యంత

34) సన్మానితుడు

35) మనశ్శాంతి

X. ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసములను పేర్కొనునది : 4 × 1 = 4

36) వెలుగు నీడలు

37) సప్త సముద్రాలు

38) పాండుకుమారులు

39) చతురోపాయములు

40) చంద్రవదన

41) యథార్థం

XI. ఈ క్రింది వానిని గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది : 4

42) మాటలేటికి జాలింపు మా తపంబు

4

XII. ఈ క్రింది వానిలో అలంకారాన్ని వివరించుము :

43) కంజాక్షు కుక్షి జగములు
పంజరమున బలెనతండు భక్తుని మదిలోనం జొచ్చె

1 × 9 = 9

XIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది :

44) వరకట్న సమస్య

45) విద్యార్థులు - సంఘసేవ

46) జనాభా సమస్య

[ Turn over

XIV. 47) ఈ క్రిందివానిని సంక్షిప్తీకరించండి : 5

అభ్యుదయ కవితా యుగం నిజానికి భావ కవితా యుగం మీద, ప్రబంధ యుగం మీద ఒక పెద్ద తిరుగుబాటు. భావ కవులు చేయదలచుకొని కూడా అది చేయలేక పోయారు. వారు ఎన్నుకొన్న కావ్య వస్తువులు రచనా రీతి, కవి సమయాలు మొదలగునవన్నీ ప్రబంధ యుగానికి చాల దగ్గర చుట్టాలే. అనుకున్నంత కొత్తగా ఏమీ లేక పోవటంచేత అభ్యుదయవాదం విజృంభించింది. అభ్యుదయవాదం విజృంభించటానికి ప్రథమ కారణం మార్క్సిస్టు దృక్పథం. రష్యాలో వచ్చిన విప్లవం ప్రపంచములో అన్ని దేశాల్లోని అన్ని వర్గాల ప్రజలనూ ఒక ఊపు ఊపిందంటే అతిశయోక్తి కాదు. దీనివల్ల అసలు మార్క్సిస్టు దృక్పథానికే ప్రపంచంలో అంతకు ముందు లేని గౌరవ మర్యాదలు లభించాయి.

XV. 48) ఈ క్రింది విషయమును తెలుగునకు అనువదించునది : 5

Agriculture is the backbone of our country and so it has to be developed intensively. Since land cannot be expanded, the available land has to be put to maximum use. We have to grow two crops, now we were growing only one. Modern methods of cultivation and the use of chemical fertilizers should be more extensively used. Pest control cannot be forgotten.

XVI. ఈ క్రింది వానిలో రెండు సామెతలను వివరించి వ్రాయునది : $2 \times 3 = 6$

49) ఇంట గెలచి రచ్చ గెలవనున్నట్లు.

50) అగ్నిలో ఆజ్యం పోసినట్లు.

51) దూరపు కొండలు నునుపు.

52) కలిమికి పొంగరాదు లేమికి క్రుంగరాదు.